(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 105 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 20-01 - 2026 పేజీలు : 6 Digital Edition

# తెలంగాణతో కలిసి పని చేస్తాం


## దావోస్ వేదికగా పలు అంతర్జాతీయ సంస్థల హామీ

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందంతో సంస్థల ప్రతినిధుల భేటీలు

ఏఐలో భాగస్వామ్యానికి రాయల్ ఫిలిప్స్ ఆసక్తి
హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటుపై చర్చ
ఇజ్రాయెల్ ఇన్నోవేషన్ ఛైర్మన్‌తో సీఎం భేటీ
ట్రాఫిక్, సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్‌లపై గూగుల్ ఆసక్తి
జీసీసీ ఏర్పాటును పరిశీలిస్తామన్న యూనిలీవర్
ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి పని చేస్తామన్న యూఏఈ
స్కిల్ వర్సిటీతో భాగస్వామ్యానికి సౌదీ సంస్థ ఆసక్తి
ఏఐతో మెరుగైన పౌర సేవలు: సీఎం రేవంత్‌రెడ్డి
దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ప్రసంగం
తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కండి
పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్‌బాబు పిలుపు

2లో





## బీఆరస్ కార్యాలయంలో కేటీఆర్‌ను ఆలింగనం చేసుకున్న హరీశ్ రావు

సిట్ విచారణ అనంతరం నేరుగా
బీఆరచవతీతీచస్ కార్యాలయానికి వచ్చిన హరీశ్ రావు
తన కోసం వేచి చూస్తున్న కేటీఆర్
వద్దకు వెళ్లి ఆలింగనం చేసుకున్న హరీశ్ రావు
హరీశ్ రావును సుమారు ఏడు గంటల పాటు విచారించిన సిట్ బృందం

2లో

## సిట్ నన్ను అడగడం కాదు.. నేనే సిట్‌కు వంద ప్రశ్నలు వేశా

### ఏడు గంటల విచారణ అనంతరం హరీశ్ రావు



దమ్ముంటే ఈరోజు విచారణకు
సంబంధించిన
వీడియోలు విడుదల చేయాలని సవాల్
ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో
తనకేం సంబంధమని ప్రశ్న
అప్పుడు నేను హోంమంత్రిగా పని చేశానా
అని నిలదీత

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తనను ప్రశ్నించడం కాదని, తానే సిట్?కు వంద ప్రశ్నలు వేశానని మాజీ మంత్రి, బీఆరచవతీతీచస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. 2లో



## మేడారం జాతరకు 4,000 ప్రత్యేక బస్సులు: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, జనవరి20:

మేడారం జాతరకు రాష్ట్రంలోని 51 సెంటర్ల నుంచి 4వేల బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేశామని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేడారానికి వెళ్లే మహిళలకు సైతం ఉచిత ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రవాణా శాఖ నుంచి 10, 441 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో ఆర్టీసీ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. 2లో



## దావోస్‌లో ట్రంప్ విందు.. భారత కంపెనీల సీఈవోలకు ఆహ్వానం

దావోస్ ఆర్థిక సదస్సుకు తరలి
వస్తున్న దేశాధినేతల,
వ్యాపారవేత్తలు, రాజకీయ ప్రముఖులు
ఆరేళ్ల తర్వాత ప్రపంచ ఆర్థిక సదస్సులో
పాల్గొంటున్న ట్రంప్
ట్రంప్ విందులో పాల్గొననున్న
చంద్రశేఖరన్, సునీల్ మిట్టల్, సలీల్ పరేఖ్ 2లో




## గాజా 'బోర్డ్ ఆఫ్ పీస్'లో చేరాలంటూ అమెరికా ఆహ్వానం... అంగీకరించిన యూఏఈ

గాజా కోసం ఏర్పాటు చేసిన 'బోర్డ్ ఆఫ్ పీస్'లో చేరిన యూఏఈ
ట్రంప్ శాంతి ప్రణాళిక అమలుకే ఈ నిర్ణయమని వెల్లడి
గాజా శాంతి ఒప్పందంలో రెండో దశ అమలుపై దృష్టి
ఈ బోర్డులో చేరాలని ప్రధాని మోదీకి కూడా అందిన ఆహ్వానం

గాజాలో శాంతి స్థాపన కోసం అమెరికా ఏర్పాటు చేసిన 'బోర్డ్ ఆఫ్ పీస్'లో చేరాల్సిందిగా వచ్చిన ఆహ్వానాన్ని తమ దేశ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ అంగీకరించారని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) మంగళవారం ప్రకటించింది. ఈ విషయాన్ని యూఏఈ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి షేక్ అబ్దుల్లా బిన్ జాయెద్ అల్ నహ్యాన్ వెల్లడించారు. 2లో

# 233 ఏళ్ల నాటి రామాయణ గ్రంథం...



అయోధ్య మ్యూజియంకు అరుదైన కానుక

సంస్కృత విశ్వవిద్యాలయం నుంచి
శాశ్వత బహుమతిగా అందజేత
1792 నాటి ఈ గ్రంథంలో ఐదు
ప్రధాన కాండలు
ఇది చారిత్రక ఘట్టమని
అభివర్ణించిన నృపేంద్ర మిశ్రా
గతంలో
ఈ గ్రంథం రాష్ట్రపతి భవన్‌లో
ప్రదర్శన 2లో

## మేడారం జాతరకు 4,000 ప్రత్యేక బస్సులు: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, జనవరి20:

మేడారం జాతరకు రాష్ట్రంలోని 51 సెంటర్ల నుంచి 4వేల బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేశామని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేడారానికి వెళ్లే మహిళలకు సైతం ఉచిత ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రవాణా శాఖ నుంచి 10, 441 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో ఆర్టీసీ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకు ఆర్టీసీ సన్నద్ధతపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్?రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఆర్టీసీ ఈడీలు, ఆరచవతీతీచంలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.అప్పటి వరకు స్పెషల్ బస్సులు..మేడారం విధుల్లో 7వేల మంది డ్రైవర్లు – 18 మంది కండక్టర్లు, 800 మంది సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 28వ తేదీ నుంచి 1వ తేదీ వరకు స్పెషల్ బస్సులు నడుపుతామని చెప్పుకొచ్చారు. మేడారం వెళ్లేటప్పుడు బస్సులు నిండుతాయని... వచ్చేటప్పుడు ఖాళీగా బస్సులు వస్తాయని తెలిపారు. వన్ వేలో బస్సులు ఖాళీగా వెళ్తాయి కాబట్టి... రెగ్యులర్ ఛార్జీల కంటే 50శాతం అదనపు ఛార్జీలు వసూలు చేస్తారని పేర్కొన్నారు.

**20 లక్షల మంది ప్రయాణం..**

ఆర్టీసీ బస్సుల్లో 20 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మేడారంలో 50ఎకరాల్లో వెయ్యి బస్సులు నిలిపేలా తాత్కాలిక బస్ షెల్టర్స్?ను ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. నిమిషానికి నాలుగు బస్సులు వెళ్లేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. బస్ షెల్టర్ల వద్ద 9 కిలోమీటర్ల మేర 50 క్యూ లైన్స్ ఏర్పాటు చేశామని అన్నారు. బస్టాండ్స్?లో క్లోజ్డ్ సర్క్యూట్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. వీటిని కమాండ్ కంట్రోల్ సెంటర్?కు అనుసంధానం చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## బీఆరచవతీతీచస్ కార్యాలయంలో కేటీఆర్‌ను ఆలింగనం చేసుకున్న హరీశ్ రావు

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్?లో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్), మాజీ మంత్రి, బీఆరచవతీతీచస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావును సుమారు ఏడు గంటలు పాటు విచారించింది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6.25 గంటల వరకు సిట్ అధికారులు హరీశ్ రావును ప్రశ్నించారు.మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఇంటి నుంచి తెప్పించిన భోజనాన్ని అనుమతించారు. హరీశ్ రావు విచారణకు హాజరైన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ వద్దకు బీఆరచవతీతీచస్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు.సిట్ విచారణ అనంతరం హరీశ్ రావు నేరుగా బంజారాహిల్స్?లోని బీఆరచవతీతీచస్ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికే అక్కడ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా బీఆరచవతీతీచస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు వేచి ఉన్నారు. కార్యాలయంలో కేటీఆర్?ను చూడగానే హరీశ్ రావు ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. వారిద్దరి అనుబంధాన్ని చూసి అక్కడున్న బీఆరచవతీతీచస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## దావోస్‌లో ట్రంప్ విందు.. భారత కంపెనీల సీఈవోలకు ఆహ్వానం



**దావోస్ ఆర్థిక సదస్సుకు తరలి వస్తున్న దేశాధినేతల, వ్యాపారవేత్తలు, రాజకీయ ప్రముఖులు**

**ఆరేళ్ల తర్వాత ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొంటున్న ట్రంప్**

**ట్రంప్ విందులో పాల్గొననున్న చంద్రశేఖరన్, సునీల్ మిట్టల్, సలీల్ పరేఖ్**దావోస్ పర్యటనలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేయనున్న ప్రత్యేక విందుకు ఏడుగురు భారతీయ సీఈఓలకు ఆహ్వానం అందినట్లు సమాచారం. దావోస్?లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వివిధ దేశాధినేతలు, వ్యాపారవేత్తలు, రాజకీయ ప్రముఖులు తరలి వస్తున్నారు. ఆరేళ్ల తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ సదస్సులో పాల్గొననుండటం విశేషం. ప్రపంచ ఆర్థిక సదస్సులో ఆయన పాల్గొనడం ఇది మూడోసారి.

ట్రంప్ ఏర్పాటు చేయనున్న ఈ విందుకు టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, భారతీ ఎంటర్?ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ మిట్టల్, విప్రో సీఈఓ శ్రీని పల్లియా, ఇన్ఫోసిస్ సీఈఓ సలీల్ పరేఖ్, బజాజ్ ఫిన్ సర్వ్ సీఎండీ సంజీవ్ బజాజ్, మహీంద్రా గ్రూపు సీఈఓ అనీశ్ షా, జుబిలెంట్ భర్తియా గ్రూప్ సహ వ్యవస్థాపకుడు హరి భర్తియాలు హాజరయ్యే అవకాశం ఉంది. ప్రపంచ ఆర్థిక సదస్సుకు 130 దేశాల నుంచి 3 వేలకు పైగా ప్రతినిధులు హాజరు కానున్నారు.

## ఏఐతో మెరుగైన పాలన

-- వేగవంతమైన పౌరసేవలు సాధ్యం

-- దావోస్? ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో సీఎం ఏ రేవంత్?రెడ్డి

-- పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు

హైదరాబాద్‌బ్యూరో:

ఆర్టిఫిషియల్? ఇంటెలిజెన్స్? (ఏఐ)ద్వారా పాలనను మరింత మెరుగ్గా నిర్వహించవచ్చని సీఎం ఏ రేవంత్?రెడ్డి అన్నారు. ఈ సాంకేతికత వినియోగం వల్ల తెలంగాణలో పౌర సేవలను మరింత సమర్థవంతంగా, వేగవంతంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

ఇప్పటికే ఏఐ వినియోగంలో రాష్ట్రం ముందు వరుసలో ఉందనీ, దాన్ని మరింత విస్తరించేందుకు విదేశీ పెట్టుబడుల్ని ఆహ్వానిస్తుందని తెలిపారు. దావోస్?లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్?)లో పాల్గొనేందుకు మంగళవారం అక్కడకు వెళ్ళిన సీఎం బృందానికి ఘన స్వాగతం లభించింది. తొలిరోజు వాణిజ్య సదస్సులో సీఎం బృందం బిజీబిజీగా గడిపింది. అనేక ప్రముఖ వాణిజ్య సంస్థలతో చర్చలు జరిపారు. సీఎంతో పాటు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్?బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇతర ఉన్నతాధికారులంతా వేర్వేరుగా ఆయా ఫోరంలలో తెలంగాణ రైజింగ్? విజన్? 2047 గురించి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆయా కంపెనీల ప్రతినిధుల్ని కోరారు. ఈ సందర్భంగా డబ్ల్యూఈఎఫ్? నిర్వహించిన 'ఇంటెలిజెంట్? ఇన్?ఫ్రాస్ట్రక్చర్? ఫర్? బిల్డింగ్? కంపెటీటివ్?నెస్?' అంశంపై జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ప్రసంగించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వాటి నిర్వహణకోసం వినియోగిస్తున్న సాంకేతికత, ఆర్థిక వసూళ్లు, పట్టణ, గ్రామీణ పరిపాలనలో సాంకేతికత వినియోగం వంటి పలు అంశాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఏఐ వినియోగంతో పరిపాలనను ఎలా పరుగులు పెట్టించొచ్చో వివరించారు. ఆ సాంకేతికతకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న అత్యధిక ప్రాధాన్యత గురించి చెప్పారు. వ్యవస్థలోని మేధస్సే ఒకవైపు సమస్యగా, మరోవైపు పరిష్కారంగా మారుతోందని విశ్లేషించారు. ఏఐని సరైన దిశలో వినియోగిస్తే పరిపాలన మరింత సమర్థవంతంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఏఐ పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉండజాలవని స్పష్టం చేశారు. 2047 నాటికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక లక్ష్యం మూడు ట్రిలియన్? డాలర్ల గురించి ప్రస్తావించారు. పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్? ప్రాంతాలు అత్యంత అనుకూలమైన ప్రాంతాలని వివరించారు. స్మార్ట్? ఫ్యాక్టరీలు, స్థిరమైన ఇంధన వ్యవస్థలు, ఏఐ ఆధారిత సేవలు, స్మార్ట్? సిటీల నిర్మాణంపై ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న ఉత్తమ విధానాలపై ఈ సదస్సులో చర్చించారు. సమావేశంలో ఈజిప్ట్? పెట్టుబడులు, విదేశీ వాణిజ్య మంత్రి హస్సన్? ఎల్ఖతీబ్?, ఎమరాల్డ్? ఏఐ సీఈఓ వరుణ్? శివరామ్?, ప్రపంచ మేథోసంపత్తి సంస్థ (డబ్ల్యూఐపీఓ) డైరెక్టర్? జనరల్? డారెన్? టాంగ్?, జర్మనీ డిజిటల్? మంత్రిత్వశాఖ మంత్రి కార్? స్టెన్?వైల్డ్? బెర్గర్?, నోకియా సీఈఓ జస్టిన్? హోటార్డ్?, హిటాచి సీఈఓ తోషియాకి టోకునాగా తదితరులు పాల్గొన్నారు.

సీఎం బృందానికి ఘన స్వాగతం

వరల్డ్? ఎకనామిక్? ఫోరమ్? వార్షిక సదస్సు-2026లో పాల్గొనేందుకు వెళ్లిన తెలంగాణ ప్రతినిధి బందం సోమవారం రాత్రి స్విట్జర్లాండ్?లోని జ్యూరిచ్? నగరానికి చేరుకుంది. ముఖ్యమంత్రి ఏ రేవంత్?రెడ్డి సారథ్యంలోని ప్రతినిధి బందానికి జ్యూరిచ్? విమానాశ్రయంలో ప్రవాస తెలంగాణవాసులు ఘన స్వాగతం పలికారు. స్విట్జర్లాండ్?లోని భారత రాయబారి మదుల్? కుమార్? సీఎం బృందానికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్?బాబు, ఆయా శాఖల ఉన్నతాధికారులు ఉన్నారు. దావోస్?లో నాలుగు రోజులపాటు జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్?) సమావేశాల్లో ఈ బందం పాల్గొంటున్నది. మంగళవారం తొలిరోజు పలు రంగాలకు చెందిన కంపెనీల పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్?రెడ్డి బృందం భేటీ అయ్యింది.

పలువురు ప్రముఖులతో సీఎం భేటీ

దావోస్?లో తెలంగాణ రైజింగ్? ప్రతినిధుల బందం మొదటి రోజున బిజీ బిజీగా గడిపారు. ఇజ్రాయెల్? ఇన్నోవేషన్? అథారిటీ ఛైర్మెన్? అలోన్? స్టోపెల్? తో ముఖ్యమంత్రి ఏరేవంత్?రెడ్డి బృందం భేటీ అయ్యింది. వ్యవసాయం, వాతావరణ మార్పులకు సంబంధించిన ఇన్నోవేషన్? స్టార్టప్?లకు సహకారాలపై చర్చించారు. అలాగే ఆర్టిఫిషియల్? ఇంటెలిజెన్స్?, డీప్?టెక్? ఇన్నోవేషన్?తో పాటు హెల్త్?టెక్?, అగ్రి-టెక్?, సైబర్?సెక్యూరిటీ, ఎరోస్పేస్? వంటి సాంకేతిక రంగాల్లో తెలంగాణ స్టార్టప్?లకు ఇజ్రాయెల్? మద్దతు ఇవ్వడంతో పాటు భాగస్వామ్యం పంచుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐ రంగంలో తెలంగాణతో భాగస్వామ్యానికి రాయల్? ఫిలిప్స్? ఆసక్తి కనబర్చింది.హైదరాబాద్?లో నాలెడ్జ్?హబ్? ఏర్పాటుపై చర్చించారు. ఈ సందర్భంగా రాయల్? ఫిలిప్స్? వైస్? ప్రెసిడెంట్?, గ్లోబల్? హెడ్? జాన్? విల్లెమ్? స్కీజ్? గ్రాండ్? మాట్లాడుతూ ఏఐ రంగంలో తెలంగాణ చేపడుతున్న కార్యక్రమాలు తమను ఆకట్టుకున్నాయని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో తెలంగాణ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత సేవలను ప్రశంసించారు. నెదర్లాండ్స్?లోని తమ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని తెలంగాణ రైజింగ్? ప్రతినిధి బందం సందర్శించాలని ఆహ్వానించారు.

భారత్? ఫ్యూచర్? సిటీ కోసం కలిసి పనిచేస్తాం- యూఏఈ

భారత్? ఫ్యూచర్? సిటీని ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి యూఏఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దేశ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్?తౌక్?అల్? మార్రీ తెలిపా రు. ప్రపంచ ఆర్థిక వేదిక -2026 సదస్సులో భాగంగా దావోస్?లో సీఎం రేవంత్? రెడ్డితో మంగళవారంనాడాయన భేటీ అయ్యారు. యూఏఈ, తెలంగాణ ప్రభుత్వాల అధి కారులతో సంయుక్త టాస్క్?ఫోర్స్? ఏర్పాటు చేయాలని సూచించారు. యూఏఈ ఫుడ్? క్లస్టర్?తో కలిసి పనిచేస్తామని తెలిపారు.

గూగుల్? ఆసక్తి

ట్రాఫిక్?, సైబర్? సెక్యూరిటీ, స్టార్టప్?లు, వ్యవసాయం, క్లైమేట్? చేంజ్? రంగాల్లో సహకారాన్ని అందించేందుకు గూగుల్? సంస్థ ఆసక్తి వ్యక్తీకరణ చేసింది. ఆ సంస్థ ఏపీఏసీ ప్రెసిడెంట్? సంజయ్ గుప్తా సీఎం రేవంత్?రెడ్డితో సమావేశమయ్యారు. పలుఅంశాలపై వారిరువురూ సమగ్రంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్?రెడ్డి క్యూర్?, ప్యూర్?, రేర్? అభివృద్ధి నమూనా గురించి వివరించారు.

'యూనిలీవర్?' ప్రతినిధుల భేటీ

దావోస్?లో తెలంగాణ రైజింగ్? బృందంతో యూనిలీవర్? ఉన్నతాధికారులు భేటీ అయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా వస్తు వినియోగరంగంలో అగ్రగామిగా ఉన్న యూనిలీవర్? సంస్థ, హైదరాబాద్?లో గ్లోబల్? కేపబిలిటీ సెంటర్? (జీసీసీ) ఏర్పాటు చేసే అవకాశాలపై ఆసక్తి వ్యక్తం చేసింది. ఆసంస్థ చీఫ్? సప్లరు చైన్? అండ్? ఆపరేషన్స్? ఆఫీసర్? విల్లెమ్? ఉయిజెన్తో సీఎం బృందంతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో జీసీసీ ఏర్పాటు అంశంపై చర్చించారు.

## సిట్ నన్ను అడగడం కాదు.. నేనే సిట్‌కు వంద ప్రశ్నలు వేశా

**దమ్ముంటే ఈరోజు విచారణకు సంబంధించిన వీడియోలు విడుదల చేయాలని సవాల్**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో తనకేం సంబంధమని ప్రశ్న

అప్పుడు నేను హోంమంత్రిగా పని చేశానా అని నిలదీత

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తనను ప్రశ్నించడం కాదని, తానే సిట్?కు వంద ప్రశ్నలు వేశానని మాజీ మంత్రి, బీఆరచవతీతీచస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. దమ్ముంటే ఈరోజు విచారణకు సంబంధించిన వీడియోలను విడుదల చేయాలని ఆయన సవాల్ విసిరారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో తనకు సంబంధం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తాను హోంమంత్రిగా ఎప్పుడైనా పని చేశానా అని వ్యాఖ్యానించారు. నాటి డీజీపీ, చీఫ్ ఇంటెలిజెన్స్?ను కూడా విచారణకు పిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీశ్ రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు దాదాపు ఏడు గంటల పాటు విచారించారు. అనంతరం ఆయన బీఆరచవతీతీచస్ భవన్?లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నోటీసులు, విచారణలు బీఆరచవతీతీచస్?ను భయపెట్టలేవని ఆయన అన్నారు. రేపు ప్రజా కోర్టులో కాంగ్రెస్ సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల గురించి మంత్రులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

అరెస్టులు తమకు కొత్తేమీ కాదని ఆయన అన్నారు. ముగ్గురు అధికారులతో కూడిన సిట్ దర్యాప్తు బృందం తనను ప్రశ్నించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజాయతీపరుడైతే ఈ అంశంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిరికిపందలా పోలీసులను వెనుకబెట్టుకుని కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. చట్టంపై తమకు గౌరవం ఉందని, సిట్ అధికారులు ఎన్నిసార్లు పిలిచినా విచారణకు హాజరవుతానని ఆయన అన్నారు.

వారి కుంభకోణాలు, చీకటి రాజకీయాలను బయటపెడుతున్నామని తమపై కేసులు పెడుతున్నారని హరీశ్ ఆరోపించారు. మీ దోపిడీలను ప్రశ్నిస్తున్నామని, మాపై కేసులు పెడతారా అని నిలదీశారు. తమపై అన్నీ నిరాధార ఆరోపణలేనని, సొల్లు పురాణాలేనని విమర్శించారు. తనను అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాష వింటేనే రోత పుడుతోందని అన్నారు.

రేవంత్ రెడ్డిలా తమకు వెన్నుపోట్లు తెలియవని, పోరాటాలు మాత్రమే తెలుసని ఆయన అన్నారు. కేసీఆర్ తమకు నేర్పింది పోరాటమే అన్నారు. ఇప్పుడు తనకు సిట్ ద్వారా వచ్చిన నోటీసులు మీ పతనానికి నాంది అని, వచ్చేది బీఆరచవతీతీచస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ధైర్యం ఉంటే తమను రాజకీయంగా ఎదుర్కోవాలని అన్నారు. మీ చిల్లర, బురద, కుట్ర, కుతంత్రాల రాజకీయాలు ఇక నడవవని అన్నారు. ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు విస్మరించారని ఆరోపించారు.

## 233 ఏళ్ల నాటి రామాయణ గ్రంథం... అయోధ్య మ్యూజియంకు అరుదైన కానుక

**సంస్కృత విశ్వవిద్యాలయం నుంచి శాశ్వత బహుమతిగా అందజేత**

**1792 నాటి ఈ గ్రంథంలో ఐదు ప్రధాన కాండలు**

**ఇది చారిత్రక ఘట్టమని అభివర్ణించిన నృపేంద్ర మిశ్రా**

**గతంలో ఈ గ్రంథం రాష్ట్రపతి భవన్?లో ప్రదర్శన**

అయోధ్యలోని అంతర్జాతీయ రామకథా సంగ్రహాలయానికి (మ్యూజియం) ఒక అరుదైన, చారిత్రక కానుక అందింది. 233 ఏళ్ల నాటి పురాతన వాల్మీకి రామాయణ సంస్కృత గ్రంథాన్ని కేంద్ర సంస్కృత విశ్వవిద్యాలయం మంగళవారం శాశ్వతంగా బహూకరించింది. ఢిల్లీలోని తీన్?మూర్తి భవన్?లో జరిగిన కార్యక్రమంలో ఈ గ్రంథాన్ని ప్రధానుల మ్యూజియం, లైబ్రరీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రాకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీనివాస వరఖేడి అందజేశారు.

మహేశ్వర తీర్థ రచించిన 'తత్త్వదీపిక' వ్యాఖ్యానంతో కూడిన ఈ వాల్మీకి రామాయణం



దేవనాగరి లిపిలో ఉంది. విక్రమ సంవత్సరం 1849, అంటే 1792లో దీనిని రచించినట్లు ఆధారాలున్నాయి. ఈ గ్రంథంలో బాలకాండ, అరణ్యకాండ, కిష్కింధకాండ, సుందరకాండ, యుద్ధకాండ అనే ఐదు ప్రధాన కాండలు ఉన్నాయి. గతంలో దీనిని రాష్ట్రపతి భవన్?కు అప్పుగా ఇవ్వగా, ఇప్పుడు శాశ్వతంగా అయోధ్య మ్యూజియానికి అందజేశారు.

ఈ సందర్భంగా రామ మందిర నిర్మాణ కమిటీ ఛైర్మన్?గా కూడా వ్యవహరిస్తున్న నృపేంద్ర మిశ్రా మాట్లాడుతూ, "ఈ అరుదైన గ్రంథాన్ని అయోధ్యకు బహూకరించడం రాముడి భక్తులకు, ఆలయ సముదాయానికి ఒక చారిత్రక ఘట్టం" అని అన్నారు. ప్రాచీన వారసత్వాన్ని ఆధునిక టెక్నాలజీతో జోడించి, అయోధ్యలోని రామకథా సంగ్రహాలయాన్ని ప్రపంచ స్థాయి మ్యూజియంగా తీర్చిదిద్దే పనులను ఆయన పర్యవేక్షిస్తున్నారు.

"ఈ బహుమతి ద్వారా వాల్మీకి రామాయణంలోని జ్ఞాన సంపదను ప్రపంచవ్యాప్తంగా పండితులు, భక్తులకు అయోధ్య పుణ్యక్షేత్రంలో అందుబాటులోకి తెచ్చినట్లయింది" అని వీసీ శ్రీనివాస వరఖేడి తెలిపారు. 1988లో ప్రారంభమైన ఈ మ్యూజియంలో రాముడి కథకు సంబంధించిన అనేక కళాఖండాలను భద్రపరిచి, ప్రదర్శిస్తున్నారు.

## లక్ష్మమ్మ భౌతిక కాయాన్ని సందర్శించిన బయ్యారం సర్పంచ్.



బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జనవరి 20.

బయ్యారం గ్రామపంచాయతీకి అనేక సంవత్సరాలనుండి పారిశుధ్య కార్మికురాలిగా సేవలు అందించిన ఎస్సి కాలనీకి చెందిన ఎంఆర్పిఎస్ నాయకులు గంట శ్రీనివాస్ తల్లి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.లక్ష్మమ్మ మరణవార్త తెలుసుకున్న బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి నందగిరి భద్రయ్య,చెరుకుపల్లి వెంకన్న, నందిపాటి భవాని,తదితరులు ఉన్నారు.

## మంచినీటి పైపులు మరమ్మత్తు సర్పంచ్ వీరబాబు



చింతకాని జనవరి 20 ప్రజావేదిక న్యూస్

తిరుమలాపురం టు తిమ్మినేని పాలెం వెళ్లే రోడ్డులో తిరుమలాపురం గ్రామానికి మిషన్ భగీరథ మంచినీటినీ అందించే అండర్ గ్రౌండ్ పైప్ లీకేజీతో తిరుమలాపురం గ్రామానికి మంచినీళ్లు నిలిచిపోవడంతో ఈ రోజు అండర్ గ్రౌండ్ పైప్ లీకేజీని యుద్ధ ప్రాతిపదికన రిపేరు చేపిస్తున్న తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అఖిలభారత ప్రజా వి తంత్రం మహిళా సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల



బోనకల్లు జనవరి 21 ప్రజావేదిక ప్రతినిధి

అఖిలభారత మహిళా సంఘం ఆధ్వర్యంలో ఐద్య 14 జాతీయ అఖిల భారత ప్రజాతంత్ర వి ఐక్యవేద్య 14 మహిళా సంఘం ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్లు విడుదల చేసిన డివిజన్ అధ్యక్షులు జొన్నలగడ్డ సునీత మండల కమిటీ సభ్యులు నల్లమోతులవాని దారెల్లి పద్మ దారిల్లి నాగేంద్ర మార్కపొడి రజిని.. అఖిల భారత మహిళా సంఘాలు. జాతీయ సభలను ఉద్దేశించి పోస్టర్ని విడుదల చేయడం జరిగింది. మహిళలు అనేక విద్యలలో అనేక సంక్షేమ కార్యక్రమంలో నిలువెత్తుని నిదర్శనంగా పాల్గొనాలి పోరాటాలు చేయాలని. అనేక సంక్షేమ కార్యక్రమంలో ముందుకు సాగాలని మనం అన్నిట్లల్లో ముందు ఉండాలని. మంచి అభివృద్ధి కార్యక్రమాలను చేయాలని జొన్నలగడ్డ సునీత పిలుపునిచ్చి ఈ జాతీయ పోస్టర్లని మహిళా సంఘాలలో ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన బయ్యారం సర్పంచ్.





బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జనవరి 20.

బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ ఎన్నికైన నాటి నుండి పాలనవైపు అడుగులు వేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి గ్రామంలో వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సిబ్బంది పనిచేయాలని కోరారు.ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది, తదితర విషయాలు, వైద్య సిబ్బంది సమస్యలపై ఆసుపత్రి డాక్టర్ విజయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు.అనంతరంగ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ల లీకేజీలను పరిశీలించారు.పంచాయతీ సెక్రటరీ శ్రీధర్ ను లీకేజీలను అరికట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా బయ్యారంలో డ్రంక్ అండ్ డ్రైవ్.





### -సీఐ రవీందర్.

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జనవరి 20.

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరిష ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ ప్రోగ్రాంలో భాగంగా మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినట్లు సిఐ రవీందర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని,ట్రాఫిక్ రూల్స్ అనుగుణంగా నడుచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి,ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయ ఉద్యమం కు కమ్యూనిస్టుల మద్దతు...

- సమాజం ను పట్టిపీడిస్తున్న కృత్రిమ ఎరువులను నిరోధించాలి.
- సీపీఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె. నారాయణ

నేలకొండపల్లి జనవరి 20 ప్రజావేదిక న్యూస్



సేంద్రియ వ్యవసాయం తోనే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారని...అందు కోసం జరిగే ఉద్యమం కు కమ్యూనిస్టుల మద్దతు ఉంటుందని సీపీఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె.నారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో సిద్ధార్థ యోగ విద్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు....వ్యవసాయం లో మార్పులు రావాలని కోరారు. గత వ్యవసాయం వైభవం రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత వ్యవసాయం కార్పోరేట్ కంపెనీలకు, హాస్పిటల్స్ కు ఉపయోగపడుతుందని అన్నారు. సమాజం ను పట్టిపీడిస్తున్న ఎరువుల ను నిరోధించాలని సూచించారు. చిన్న జీయర్ లౌకికఆలోచనలు వున్న వ్యక్తి అన్నారు. తాను ఈ కార్యక్రమం కు వచ్చినందుకు విమర్శలు చేయవచ్చునని... కానీ వాటిని నేను లెక్క చేయనన్నారు. తాను చివర వరకు కమ్యూనిస్టుగానే ఉంటానని అన్నారు. సుఫలా యాత్ర కు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో ఆర్టీఐ కమీషనర్ పీ.వీ. శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, నల్లమల్ల వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్.మండల కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, బాలిన కృష్ణంరాజు, పోలంపల్లి నారాయణ, ఆలేటి ఉమామహేష్, ఎస్.కె సత్తార్, మూడు శీను తదితరులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి..

- ఖమ్మం డిసిసిబి నాబార్డు డిడియం సుజిత్ కుమార్ ..

తల్లాడ, జనవరి 20, ప్రజావేదిక న్యూస్ ప్రతినిధి.



జిల్లా సహకార సొసైటీ బ్యాంక్ కల్పిస్తున్న ఇన్సూరెన్స్ పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం డిసిసిబి నాబార్డు డిడిఎం సుజిత్ కుమార్ సూచించారు. మంగళవారం తల్లాడ డిసిసిబి బ్యాంకు ఎదుట ఇన్సూరెన్స్ లు, లావాదేవీలపై ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన, రూపే కార్డుల గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ ఇన్సూరెన్స్ లు చేరటం ద్వారా ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబ సభ్యులకి ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ డిసిసిబి మేనేజర్ కవిత, అసిస్టెంట్ మేనేజర్ ఉషా, ఎఫ్ ఎల్ సి మురళి మోహన్ రావు, మహిళలు పాల్గొన్నారు.


## సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు..



**తల్లాడ, జనవరి 20, ప్రజావేదిక న్యూస్ ప్రతినిధి.**

తల్లాడ మండలంలోని పాత పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం గ్రామ సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ప్రారంభించారు. చదువుతో పాటు విద్యార్థి విద్యార్థులకు ఆటలు కూడా చాలా విధంగా ఉపయోగపడతాయని విద్యారంగంతో పాటు స్పోర్ట్స్ కోటాలో కూడా చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగాలు సంపాదించుకోవచ్చు అని విద్యార్థులంతా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుర్రం శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ పోటీలలో పినపాక, మంగాపురం, అంబేద్కర్ నగర్, కొండవటిమెట్ట గ్రామాల యువ క్రీడాకారులు వాలీబాల్, కబడ్డీ, కోకో, అథ్లెటిక్స్ ఆడనున్నారు. క్రీడాకారులకు భోజన ఏర్పాటు, క్రీడల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు ఆయన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిటి లు,పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తేలపుట్ట బుస్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళల భవన నిర్మాణం సంత నిర్మాణం ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన గ్రామ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్



తిరుమలాయపాలెం జనవరి 20
(ప్రజా వేదిక) న్యూస్ ప్రతినిధి కూరపాటి ఉపేందర్

మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో డ్వాక్రా మహిళలకు భవన నిర్మాణం కోసం కాళీ స్థలం మరియు సంత నిర్వాహణ కొరకు ఇప్పించాలని తహసిల్దార్ కి ఎంపీడీవో కి తీర్మానశీ పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బచ్చోడు గ్రామ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున, గ్రామ సెక్రెటరీ నిఖిల్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బోళ్ళ వెంకట్రావు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు. తీర్మానం లో ఉన్న విషయాలు డ్వాక్రా మహిళలకు భవన నిర్మాణం కోసం కాళీ స్థలం ఇప్పించాలని కోరుతూ డ్వాక్రా మహిళల సమస్యలను వివరిస్తూ ఖాళీ స్థలం ఇప్పించడం ద్వారా డోక్రా మహిళల జీవనోపాధి మెరుగుపడుతుంది తహసిల్దార్ చర్యలు: డ్వాక్రామహిళల సమస్యలను పరిశీలించి, ఖాళీ స్థలం ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు

డ్వాక్రా మహిళలకు అవసరమైన సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బచ్చోడు గ్రామ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ గ్రామపంచాయతీ కార్యదర్శి నిఖిల్ కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు బోళ్ళ వెంకట్రావు నందిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు



## 25న ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.బెల్లం లక్ష్మి

నేలకొండపల్లి జనవరి 20
ప్రజావేదిక న్యూస్

ఈనెల 25న హైదరాబాదులో ఆర్టీసీ కల్యాణ మండపంలో జరగనున్న ఐద్వా మహాసభల జయప్రదానికై ఇంటికో మహిళ ఊరుకో బండి చొప్పున వేలాదిగా తరలిరావాలని ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని మోటాపురం గ్రామంలో ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో మహాసభలు జయప్రదం కోరుతూ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంఘం జెండాను ఆమె ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు హైదరాబాదులోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో ఐద్వా జాతీయ మహాసభల ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్వీకే నుంచి బస్ భవన్ గ్రౌండ్ వరకు మహిళల భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ మహాసభకు ఐద్వా సీనియర్ నేత బృందాకరత్, సుభాషిని ఆలీ, అఖిలభారత అధ్యక్షులు శ్రీమతి, ప్రధాన కార్యదర్శి మరియ దావలే, కోశాధికారి ఎస్ పుణ్యవతి తోపాటు అనేకమంది నేతలు పాల్గొంటారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న అసమర్థ విధానాల మూలంగా మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలను వంటింటికే పరిమితం చేసే ఆరచవతీతీచసచవతీతీచస్ తిరోగమన విధానాలను అమలు చేస్తుందని మండిపడ్డారు. మహిళలపై దాడులకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించకపోగా జైలు నుండి వచ్చిన వారిని ఊరేగింపులు చేస్తూ స్వాగతం చెప్పడం బిజెపి దివాలా కోరు విధానాలకు అద్దం పడుతుందన్నారు. పార్లమెంటులో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లు నేటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు.



ఫలితంగా మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటుకు గురవుతున్నారన్నారు. కేంద్రంలో ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజి రాంజీ చట్టం తీసుకురావడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాదిమంది వ్యవసాయ కార్మికులకు పని లేకుండా పోవడంతో వారి బతుకు భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. ఇంటికొ మహిళ ఊరికో బస్సు ద్వారా వేలాదిమంది మహిళలు తరలివచ్చి మహాసభలను జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు శ్యామలేటి పద్మ, పుణ్యవతి, అలివేలు, మందుల నాగమణి, లలిత, విజయ, తిరుపతమ్మ, అనిత, ఉప్పలమ్మ, ఉమా, వీరమని తదితరులు పాల్గొన్నారు.

## పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయండి...

**తల్లాడ, జనవరి 20, ప్రజావేదిక న్యూస్, ప్రతినిధి.**

జనవరి 23 ,24 ,25 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని (పి.డి.ఎస్.యు) జిల్లా సహాయకార్యదర్శి గాజుల శశికిరణ్ , అన్నారు.

తల్లాడ మండలం లో క్రీస్తుజ్యోతి జూనియర్ కళాశాలలో లోని (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 దశాబ్దాలుగా తెలుగు నాట విద్యార్థి సమరశీలోధ్యమానికి సంకేతంగా నిలిచిందని ఎందరికో చైతన్యపు బాటను విజ్ఞాన కాంతిని,సమస్యల పై పోరాడే జీవితాన్ని అందించిన సంస్థ. హాస్టల్ సమస్యల నుంచి యూనివర్సిటీల సమస్యల దాకా,హై స్కూల్ అంశాల నుంచి వృత్తి విద్య కళాశాల దాకా ఎన్నో పోరాటాలు చేసి,ఎన్నో విజయాలు సాధించింది. అవినీతిని నిలదీసింది. ప్రభుత్వాలను నిగ్గ దీసింది. ప్రశ్నించింది. విద్య రంగాన్ని శాస్త్రీయ,విజ్ఞాన వెలుగులు అందించాలని, విద్యార్థులు సమాజంతో అనుబంధనంగా




జీవించాలనే లక్ష్యంతో పనిచేసింది.

పి డి ఎస్ యు సంస్థ తన 23వ రాష్ట్ర మహాసభలను ఖమ్మంలో 2026 జనవరి 23 24 25 తేదీలలో జరుపుకోబోతుంది. ఈ సభలో ఒక చరిత్రక నేపథ్యంలో జరుగుతున్నాయి. విద్యార్థి లోకం, ప్రజాస్వాంమీక వాదులు ఈ సభలను విజయవంతం చేసే కృషిలో పాల్గొనాలని కోరుతున్నాం. తరగతి గదే సమాజపు గవక్షం - రేపటి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే తీరని, వెలుగు పూజలను, మేదో వికాసాన్ని అందించే ఒక ప్రయోగశాల అలాంటి తరగతి గదిని నేటి పాలకులు విజ్ఞాన బండగారంలో మతోన్మాద విషయాన్ని కులోన్మాదా కుళ్లును, ఇరుకు మనస్తత్వాన్ని కారకు కాసాయి తనన్ని, వినియోగదారి సంస్కృతిని, నూరిపోయడానికి కొత్త కొత్త ప్రణాళికలు రచిస్తున్నారు. నూతన విద్యా విధానం పేరుతో చరిత్రనే వెనుకకు తిప్పే పాఠ్యాంశాలను చెప్పిస్తున్నారు. పెట్టుబడి పని ముట్టుగా తయారు చేయడానికి పూనుకుంటున్నారు. చరిత్రను వక్రీకరిస్తూ, విషాన్ని, ప్రజల మధ్య విభజనను ఒక పతాకం ప్రకారం నూరిపోసే యత్నం చేస్తున్నారు. అందుకే పి డి యస్ యు విద్యార్థి లోకాన్ని ఆ సమత, మమతల, విజ్ఞాన,వికాస, చైతన్య,వెలుగుల వైపు నడిపించాలని కృషి చేస్తున్నది. అందులో భాగంగానే తన ఉద్యమాలను,కర్తవ్యాలను నెమరు వేసుకుని, మరిన్ని సమాజా, విద్యారంగా భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకునేందుకు ఈ మహాసభలను జరుపుకుంటున్నది.విద్యార్థి లోకం,విద్యారంగా మేధావులు పాల్గొని,విజయవంతం చేయాలని కోరుతున్నది.

ఈ కార్యక్రమంలో పి డి యస్ యు నాయకులు ఝాన్సీ, అంకిత, శిరీష , తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను అక్కున చేర్చుకొని అంగవైకల్యాన్ని దూరం చేయాలి





### -ఏకలవ్య చైల్డ్ డెవలప్మెంట్ సీఈఓ కామల్ల సునీల్

**తిరుమలాయపాలెం జనవరి 20 ( ప్రజా వేదిక ) న్యూస్ ప్రతినిధి కూరపాటి ఉపేందర్**

మనిషి జీవితంలో అంగవైకల్యం కేవలం శరీరానికి తప్ప వారి జీవన విధానానికి అడ్డం కాదని ప్రతి మనిషి దివ్యాంగులని అక్కున చేర్చుకొని వారి అంగవైకల్యాన్ని దూరం చేయాలని ఏకలవ్య చైల్డ్ డెవలప్మెంట్ సీఈవో కామల్ల సునీల్ అన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం జరిగిన దివ్యాంగుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల జీవన విధానంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని వారిని బాల్య వయసులోనే గుర్తించి తగిన మానసిక చికిత్స అందించినట్లయితే మంచిగా ఉన్న పిల్లలు లాగానే అంగెవైకల్యం దూరం అవుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి చికిత్స అందిస్తుందని ప్రభుత్వాల ద్వారా అందించే వారి రోజువారి జీవనం కోసం అందించే యంత్రాలను సద్వినియం చేసుకునే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. గ్రామాల్లో ముఖ్యంగా వైద్య సిబ్బంది అయినా హెచ్ ఈ ఓ హెల్త్ వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్లు గ్రామాలలో వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించాలని ఆయన కోరారు. దివ్యాంగులకు ప్రభుత్వాలు పెన్షన్లు అందిస్తుందని పూర్తి రాయితీలతో యంత్రాలను ప్రభుత్వ బస్సులలో రైళ్లల్లో పూర్తి రాయితీతో ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని వారికి ఆర్థికంగా అండగా ఉంటూ ప్రతినెల పెన్షన్లు అందిస్తుందని కొంతమంది దివ్యాంగులు అవగాహన లేకుండా ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీలను వాళ్ళు కోల్పోతున్నారని వారి కోసం ప్రత్యేకంగా పిండిప్రోలు గ్రామంలో చైల్డ్ మానసిక వ్యాధి నిరోధక సిబ్బందిని ఏర్పాటు చేశారని ప్రతి ఒక్కరూ మానసిక బాధపడే పిల్లలను ఆ కేంద్రానికి పంపడం ద్వారా వారికి సరైన అవగాహన కల్పిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త, పంచాయతీ కార్యదర్శి టి రాము, ప్రాథమిక పాఠశాల ఇన్స్పెక్టర్ మేకల భద్రకాళి మానసిక వికలాంగుల స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ప్రేమ్ కుమార్, ఇందిరా దేవి, క్రాంతి,అంగన్వాడి కార్యకర్తలు పప్పుల పూజల కేతమ్మ,, సాలె విజయ రాణి, మాధురి, ఆశ వర్కర్లు జ్యోతి, సుజాత, మానసిక వికలాంగుల పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణ కొరకు దరఖాస్తు సమర్పించాలి

మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారాం



తిరుమలాయపాలెం జనవరి 20 ( ప్రజా వేదిక ) న్యూస్ ప్రతినిధి కూరపాటి ఉపేందర్

తిరుమలాయపాలెం మండలం లోని 40 గ్రామపంచాయతీలు శివారు మొత్తం కలిపి 76 గ్రామాల్లో రైతులు చిన్న స్వర్ణకారు రైతులందరూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద తిరుమలాయాపాలెం మండలానికి గాను రోటవేటర్ (9), గడ్డిచుట్టే యంత్రం (స్ట్రా బేలర్) (1), మొక్కజొన్న వొలిచే యంత్రం (మేజ్ షెల్లర్ ) బ్యాటరీ స్ప్రేయర్స్ సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయి. ఈ నెల 20 నుండి 22 వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుంది.కావున ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అప్లికేషన్లు సమర్పించగలరు. చిన్న, సన్నకారు ,ఎస్సీ, ఎస్టీ మరియు మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్ద రైతులకు 40% సబ్సిడీ మీద ఇవ్వబడును. కావున ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారం తో పాటు

1) ఆధార్ కార్డు జిరాక్స్

2) పట్టాదారు పాస్ బుక్కు జిరాక్స్

3) ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (=జ) – వ్యవసాయ అవసరాల నిమిత్తం జారీచేయబడినది.

4) అర్హత: ఎకరం పైబడి ఉన్న రైతులు

3) రైతు యొక్క పాస్ పోర్ట్ ఫోటోలు(2) లతో సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి నా రెడ్డి సీతారాంరెడ్డి సంప్రదించాలని కోరారు

## రాష్ట్ర స్థాయి థాంగ్ టా పోటీలలో ఆదిత్యకు బంగారు పథకం.




### -జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక.

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జనవరి 20.

బయ్యారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల చదువుతున్న ఎం.ఆదిత్య 69వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి థాంగ్ టా ఛాంపియన్?షిప్ నెల్లికుదురులో జరుగుతున్న పోటీలలో వరంగల్ జిల్లా నుంచి పాల్గొని అండర్ 14 కేటగిరిలో 56 కేజీల వెయిట్ కేటగిరిలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి,ఈ నెల 28వ తేదిన దేశ రాజధాని ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి థాంగ్ టా పోటీలకు ఎంపికయ్యాడని ఫిజికల్ డైరెక్టర్ సునీత తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర చారి,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## సేవాలాల్ జయంతి ఏర్పాట్లపై రాష్ట్ర అధ్యక్షుడితో భేటీ అయిన రవి నాయక్



జనవరి 20,పాల్వంచ(జిల్లా ప్రతినిధి లెనిన్):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ మండలంలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బాణోత్ హుస్సేన్ నాయక్ ని మంగళవారం సేవాలాల్ సేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఫిబ్రవరి 15,2026న జరగనున్న సేవాలాల్ జయంతి ఉత్సవాల నిర్వహణపై చర్చించారు.జయంతి వేడుకలను ఘనంగా,క్రమబద్ధంగా నిర్వహించేందుకు అవసరమైన సలహాలు,సూచనలు రాష్ట్ర అధ్యక్షుడు అందించారు.సేవాలాల్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు.ఈ భేటీలో సేవాలాల్ సేన మణుగూరు మండల అధ్యక్షుడు రవి నాయక్ పాల్గొన్నారు.

## తల్లాడలో కస్టర్ స్థాయి సీఎం కప్ ఆటల పోటీల కార్యక్రమనీకి హాజరైన మల్లారం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్





తల్లాడ జనవరి 20 ప్రజావేదిక న్యూస్

తల్లాడ మండలంనారాయణపురం గ్రామంలో లూర్దు మాత హై స్కూల్ నందు జరుగుతున్న కస్టర్ స్థాయి సీఎం కప్ ఆటల పోటీల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తల్లాడ మండలం మల్లవరం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ పాల్గొని విద్యార్థులకి ఆల్ ద బెస్ట్ చెప్పడంజరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించిమల్లవరంగ్రామపంచాయతీ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థి విద్యార్థులకు ఆటలుకూడా చాలా విధంగా ఉపయోగపడతాయని విద్యారంగం తో పాటు స్పోర్ట్స్ కోటాలో కూడా చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగాలు సంపాదించుకోవచ్చని విద్యార్థులు అంతా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మల్లవరం సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య అంజయ్య, తల్లాడ మండలం యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధనకొండ ఉపేందర్ యూనివర్సల్ పిటి సార్ నాగేశ్వరరావు, లూర్దు మాత హై స్కూల్ పిటి సార్ చలపతి సార్, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం 2వ వార్షికోత్సవ వేడుకలు.

ఖమ్మం జనవరి 20 ప్రజావేదిక న్యూస్

ఖమ్మంలోని అల్లీపురం రోడ్డులో గల లక్ష్మీచంద్ర గార్డెన్స్ లో మంగళవారం నాడు అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం యొక్క రెండో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డా . గుగ్గిళ్ళ దివ్య మూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అభిమానుల సంఘ సభ్యులు కేక్ కట్ చేశారు. ఈ సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం విద్యాభివృద్ధి దానికోసం ఈ సంఘం అనేక కార్యక్రమాలు చేస్తూ వస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నోటుబుక్స్ మరియు విద్యాసామగ్రి పంపిణీ చేయడం మరియు సమాజానికి ఉపయోగపడే సిమెంట్ బల్లాలు వేయించడం తమ కర్తవ్యం అని సంఘం తెలియజేసింది. గతంలో ఎంతోమంది మహనీయుల జన్మదిన కార్యక్రమాలు చేశామని సంఘ సభ్యులు తెలియజేశారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేస్తామని సంఘ సభ్యులు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బూర సైదారావు గౌడ్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు కందుల మహేష్ చౌదరి, పోలీస్ వెంకన్న గౌడ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బూర స్వరూప గౌడ్, రాష్ట్ర కోశాధికారి జూపూడి పాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాపల మడుగు వీరబాబు, ఖమ్మం నియోజకవర్గ అధ్యక్షులు గురు లింగం నేత, ఖమ్మం పట్టణ అధ్యక్షులు గద్దె వెంకట్రామయ్య , ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షులు గుండె నాగేశ్వరరావు, హరినాథ్ బాబు గౌడ్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు మురికిపూడి బాబురావు, కొమ్ము సద్గుణ్, పల్లపు నరసింహారావు,కుక్కుమూడి బాల ప్రసాద్, నరసింహారావు, గుండె మనోజ్ ,వెంకన్న, మోజెస్, తిరుపతిరావు, సైదులు, హాలీం, మహమూద్ అలీ, లక్ష్మీనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గత,ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారులను దగా చేసింది: కప్పాటి పాండురంగారెడ్డి

ప్రజా వేదిక న్యూస్,జనవరి 20.

–ఉద్యమకారుల సమస్యలపై కవితక్కకు అధ్యయన నివేదిక అందజేత

ఉద్యమకారుల సంక్షేమం కోసం కవితక్క చేస్తున్న పోరాటానికి ఉద్యమకారుల సంపూర్ణ మద్దతు.




తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల స్థితిగతులు, వారు ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలు, అలాగే ఉద్యమ సమయంలోనూ, ప్రస్తుతం వారు అనుభవిస్తున్న కష్టనష్టాలపై 'తెలంగాణ జాగృతి ఉద్యమకారుల సంక్షేమ కమిటీ' గత పది రోజులుగా విస్తృత అధ్యయనం చేసింది. ఈ అధ్యయనంలో రూపొందించిన సమగ్ర నివేదికను సోమవారం హైదరాబాద్?లోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకి, స్టీరింగ్ కమిటీ ప్రతినిధులకు అందజేశారు.

?ఈ కార్యక్రమంలో అధ్యయన కమిటీ సభ్యులు, తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ములుగు జిల్లా అధ్యక్షుడు నంగావత్ రాజేష్, శీలం వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.?ఈ సందర్భంగా కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...

తెలంగాణ ఉద్యమకారులపై ప్రభావం చూపుతున్న సామాజిక, ఆర్థికపరమైన సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన సూచనలను ఈ అధ్యయన నివేదికలో పొందుపరిచినట్లు తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క నిరంతరం పోరాటం చేస్తున్నారని గుర్తుచేశారు.

?అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, గతంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చకుండా వారిని దగా చేసిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం కవితక్క చేపట్టే పోరాటానికి రాష్ట్రంలోని ఉద్యమకారులు, ఉద్యమ సంఘాలు సంపూర్ణ సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాయని పాండురంగారెడ్డి స్పష్టం చేశారు.ధన్యవాదములతో...

తమ విశ్వసనీయ
కప్పాటి పాండురంగారెడ్డి
తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు